పెందుర్తి నీటి సంఘం అధ్యక్షురాలుగా శరగడం నర్సమ్మ

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 96వ వార్డు పరిధి లోని పాత పెందుర్తి సాగునీటి సంఘం అధ్యక్షు రాలిగా శరగడం నర్సమ్మ ఎంపిక య్యారు. వైస్ ప్రెసిడెంట్ గా టంటకోట కనక రాజు, చెరువు కమిటీ సభ్యులుగా మళ్ళ జగ్గారావు, మళ్ళ శ్రీను, మునస అప్పారావు, కరక ముత్యాలును రైతులు ఎంపిక చేసు కున్నారు. జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్, 96 వ వార్డ్ కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పీలా శ్రీనివాసరావు విజేతలకు శుభాకాంక్షలు తెలియ జేసి రైతులకు అండగా నిలవాలని సూచించారు. కార్య క్రమంలో స్థానిక నాయకులు ఆళ్ళ రమేష్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పెంటకోట రాజేంద్రప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు పీలా జీతేంద్ర, నరవ అచ్చిబాబు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను పొదుపు చేయాలి : ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఇంధన వనరులను పొదుపు చేయాలని, రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ వినియోగదారులకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని సీఎండీ విద్యుత్ పొదుపు కు సంబందించిన గోడ పత్రికలు, కరపత్రాలను శనివారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ భావితరాల అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను వృధా చేయరాదని, విద్యుత్ పొదుపు తప్పనిసరిగా పాటించాలని వినియోగ దారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు

ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని 11 జిల్లాల్లో విద్యుత్ పొదుపు వారోత్సవాలను డిసెంబర్ 14 నుంచి 20 వరకు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యుత్ వినియోగదారుల్లో విద్యుత్ పొదుపు పై అవగాహన పెంచేందుకు ఎల్ఈడి బల్బుల వినియోగం, ఇంధన పొదుపు చిట్కాలు, స్టార్ రేటెడ్ గృహోపకరణాల వినియోగపు ప్రయోజనాలు, విద్యుత్ పొదుపు పై అవగాహనా ర్యాలీలు, కళా ప్రదర్శనలు, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు, కళాశాల విద్యార్థులకు సదస్సులు పెద్దఎత్తున నిర్వహించాలని, అదేవిధంగా ఈపీడీసీఎల్ ఉద్యోగులంతా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని 11 జిల్లాల ఎస్ఈ లకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సర్కిల్ సూపరెంటెండింగ్ ఇంజనీర్ జి.శ్యాం బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పోలాకి శ్రీనివాస రావు, బి.కె.నాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుమన్, పి.జ్యోతి, సి. హెచ్.రామభద్ర శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

బర్ధన్ నగర్ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించండి

ఎమ్మెల్యే పంచకర్లను అభ్యర్థించిన మహిళలు, విద్యార్థులు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ శివారు బర్ధన్ నగర్ కాలనీకి విద్యుత్ సదుపాయం కల్పించి తమను ఆదుకోవాలని ఆ కాలనీకి చెందిన మహిళలు, విద్యార్థులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును అభ్యర్థించారు. శనివారం ఉదయం టీచర్స్ లే అవుట్ -2 రోడ్డు శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యేను బర్ధన్ నగర్ కాలనీకి చెందిన విద్యార్థులు, వారి తల్లీ తండ్రులు కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. గత తొమ్మిదేళ్లుగా బర్ధన్ నగర్ కాలనీలో సుమారు 100 కుటుంబాలు వారు గుడిసెలు వేసుకుని పిల్లాపాపలతో నివాసం ఉంటున్నామని, రాత్రివేళ

విషసర్పాల బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ఎమ్మెల్యేకు వివరించారు. సరైన దారి లేక రాకపోకలకు నరకయాతన పడుతున్నామని వెల్లడించారు. విద్యుత్ సదుపాయం రోడ్లు కాలువలు కోసం అధికారులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా, వారు స్పందించడం లేదని వాపోయారు. గత ఎన్నికల్లో ప్రచారం కోసం వచ్చిన తమరు, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ లు, మా కాలనీకి విద్యుత్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారని మహిళలు గుర్తు చేశారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావును కోరగా 40 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెబుతున్నారని నిరుపేద లమైన తాము అంత మొత్తం ఎలా ఇవ్వగలమని ఆవేదన వెలిబుచ్చారు. వార్డు పరిధిలో రోడ్లు కాలువలు నిర్మాణం పార్కుల అభివృద్ధి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న తమరు, భర్ధన్ నగర్ కాలనీకి విద్యుత్ సదుపాయం రోడ్లు కాలువలు ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, రెండు రోజుల్లో మార్నింగ్ వాకింగ్ షెడ్యూల్లో భాగంగా బర్ధన్ నగర్ కాలనీలో పర్యటిస్తానని అన్ని సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు ఎన్.అరుణ, అన్నపూర్ణా, దుర్గారావు విద్యార్థులు పాల్గొన్నారు.

2024లో సింహాద్రి నాధుని అత్యధిక నిత్య కల్యాణాలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణాలు శనివారం సుమారు 85 జరిగాయి. ఈ ఏడాదిలో ఇవే అధిక నిత్య కల్యాణాలు. నగరంలో ప్రముఖ అడ్వకేట్ రాంజీ దంపతులు 50 కల్యాణాలు, ఇతర భక్తులు 35 పాల్గొన్నారు. ఆర్జిత సేవల్లో భాగ ంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్ర నామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్ర ఆగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యా హవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణ ధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్ర పుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదా శీర్వ చనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారి అతి శీఘ్ర దర్శనం దర్శనం కల్పించారు.

జిల్లాలో పర్యటించనున్న ఏకసభ్య కమిషన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించుటానికి ఏకసభ్య కమిషన్ సభ్యులుగా నియమితులైన విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా విశాఖపట్నం జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో పర్యటించనున్నారు. విశాఖలో పర్యటించి, జిల్లా యంత్రాంగంతో, వివిధ ఉప కులాల సభ్యులు, సంఘాలతో సమావేశమై వినతి పత్రాలు స్వీకరిస్తారు. ఈ వినతి పత్రాలను స్వీకరించి పరిశీలన చేసి రాష్ట్ర ప్రభు త్వానికి నివేదికను సమర్పించనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో, విద్యాసంస్థల్లో షెడ్యూల్ కులాల ఉప వర్గాల ప్రాతినిధ్యం పరిశీ లించడం, షెడ్యూల్ కులాలలోని వివిధ ఉపవర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా పరంగా ఉన్న వెనుకబాటును కమీషన్ పరిశీలన చేస్తుంది.

సజావుగా నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో నీటి సంఘాలకు సజావుగా ఎన్నికలు జరిగాయి. ప్రతిపక్ష పార్టీ అయిన వైయస్సార్సీపి నీటి సంఘాలు ఎన్నికలను బహిష్కరించడంతో ఎక్కడ ఎలాంటి వివాదాలు చోటు చేసుకోలేదు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియను నోడల్ ఆఫీసర్, ఇరిగేషన్ డి.ఈ.ఈ. స్వామినాయుడు పర్య వేక్షిం చారు. గ్రామీణ మండలాలైన భీమిలి, ఆనందర పురం, పెందుర్తి, పద్మనాభం మండలాల పరిధిలో మొత్తం 29 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు నవంబర్ 23వ తేదీన జరగాల్సి ఉండగా వాయిదా పడ్డాయి.

గొట్టిపల్లి పాఠశాలల సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర - అనందపురం : మండలంలో గొట్టి పల్లి ఉన్నత పాఠ శాలను విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డిఇఓ మాట్లాడుతూ నూటికి నూరు శాతం విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని అలాగే మిగిలిన మూడు నెలలు కష్టపడి విద్యను నేర్చుకున్నట్లయితే మంచి విజయాన్ని సాధించవచ్చని ఉత్తమ ఫలితాలు సాధించడానికి రానున్న 100 రోజులు పక్కా ప్రణాళికలు వేసుకొని ఒక పద్ధతిలో ముందుకెళ్లలన్నారు ఈ సందర్భంగా డి ఈ ఓ ప్రేమ్ కుమార్ విద్యార్థులకు కొన్ని ప్రశ్నలను అడిగారు ఈ కార్యక్రమంల పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీలపై నిరసన కార్యక్రమం

విశాలాంధ్ర - తగరపువలస : సీపీఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ట్రూ ఆఫ్ కరెంట్ చార్జీలు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, బైపాస్ రోడ్డు వైఎస్ఆర్ విగ్రహం వద్ద కరెంట్ బిల్లులు దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ పేద ప్రజలపై కుట్రపూరితమైన ఆలోచనతో ప్రభుత్వం ఉందని ట్రూ అప్ చార్జీలు పేరిట సుమారు 8 వేల కోట్ల పైగా కరెంటు చార్జీల భారం వెయ్యబోతుందని దీనిని ప్రజలందరూ తిప్పుకొట్టాలని! అది కాకుండా స్మార్ట్ మేటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలని! ఇది కూడా ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని! ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి సీపీఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్.అప్పలనాయుడు కే.నాగరాణి, వంపాన సూర్య నారాయణ, నేలతి రామ, పల్ల పెంట రాజు, పల్లా రమణ జీర్సచ్చారావు తదితర ఆటో కార్మికులు పుర ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీతోనే మత్స్యకారులకు ఉజ్వల భవిష్యత్తు

టీడీపీ యువనేత గంటా రవితేజ

విశాలాంధ్ర - భీమిలి : సాంప్రదాయ మత్స్య కారుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఒక ప్రణాళికతో ముందుకు వెళుతుందని భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు, యువనేత గంటా రవితేజ అన్నారు భీమిలి జోన్ 3వ డివిజన్ బోయవీధి గ్రామంలో వార్డు అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సమక్షంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గంటా రవితేజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభ్యత్వ నమోదులో పాల్గొన్న మహిళలు, యువత, మత్స్యకారులనుద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక ప్రణాళికతో అడుగులు వేస్తుందని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అనునిత్యం ఆలోచించే రాజకీయ పార్టీగా మంచి గుర్తింపు ఉందని అన్నారు. మనందరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల మైనందుకు ఎంతో పుణ్యం చేసుకున్నామని అన్నారు. అదే విధంగా మత్స్యకారుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. వేటకు కావలసిన పనిముట్లను, సబ్సిడీ రుణాలను తెలుగుదేశం అధికారంలో ఉండగా అందిస్తూ వచ్చిం దని అన్నారు. సభ్యత్వ నమోదులో అందరూ భాగస్వామ్యం అయినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జీవన్ కుమార్, గాదు అప్పలనాయుడు, కొప్పల రమేష్, చురకల రమణ, తమ్మిన సూరిబాబు, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ కుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, షేక్ అన్వార్, గండిబోయిన పోలిరాజు, మహేష్, నొల్లి రమణ, రాజగిరి రమణ, పైడిపల్లి నర్సింగరావు, వూళ్ల దుర్గారావు, పోతిన సాయి, వాసుపల్లి వంశీ, కొక్కిరి నూకరాజు, తెడ్డు సింహాద్రి, వాడమొదలు తవుడయ్య, కాసరపు ఎల్లాజీ పాల్గొన్నారు.

జగన్‌ను విమర్శించే హక్కు అవంతి శ్రీనివాస్‌కు లేదు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆల్ఫా కృష్ణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మార్చే అవంతి శ్రీనివాస్‌కు జగన్‌ను విమర్శించే హక్కు లేదని వైయస్సార్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆల్ఫా కృష్ణ అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవంతి శ్రీనివాస్ నిబద్ధత, నీతి, నిజాయితీ, విశ్వాసం లేని వ్యక్తిని విమర్శించారు. రాజీనామా సమయంలో ఆయన కొన్ని అభ్యంతరకరమైన మాటలు మాట్లాడారని, జగన్ మీద, వైసిపి మీద చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. జగన్ హయంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా పనిచేసిన అవంతి శ్రీనివాస్ ప్రస్తుతం పార్టీ కష్ట పరిస్థితుల్లో ఉండగా పార్టీని విడిచిపెట్టి నోటికి వచ్చిన మాట్లాడుతూ నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని అన్నారు. జగన్ తాడేపల్లి లో కూర్చుని ఆదేశాలు ఇస్తే పాటించాలా అని ప్రశ్నించడం ఎంతవరకు సబమ న్నారు. పార్టీ అధినేత జగన్ వల్ల కార్యకర్తలు, నాయకులు నష్ట పోలేదన్నారు. అవంతి శ్రీనివాస్ 2002 నుంచి రాజకీయాల్లో ప్రయాణం సాగిస్తూ, ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీలో చేరుతున్నారని ఎద్దేవా చేశారు. అవంతి ఆస్తులు కాపాడుకోవడానికే పార్టీలు మారుతున్నారని, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జడ్పీటీసీ పర్యవేక్షణలో నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - తగరపువలస : జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు ఆధ్వర్యంలో కుర్రపల్లి నీటి సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన(కూటమి పార్టీ) అభ్యర్థులు అధ్యక్షునిగా పాయల మహేష్, వైస్ చైర్మన్‌గా కాళ్ల అప్పలరాజు, డైరెక్టర్లుగా తమ్మిన వెంకటరమణ పాత్రుడు, గాదు వెంకట్రావు, సరగడ సూరిబాబు, కరుబుక్త అప్పలరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నీటి సంఘం ఎన్నికలను స్థానిక జడ్పిటిసి దగ్గరుండి పర్య వేక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కమ్ జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ శ్రీ గాదు వెంకటప్పుడు, స్థానిక సర్పంచ్ శ్రీ గాదు వెంకటనారాయణ, శ్రీ తాతి నాయుడు, గుడ్డాల ఎల్లయ్య, నీలాపు సూర్యనారాయణ, కనకల గోవింద్, రామ్ లక్ష్మణ్, గుడ్డల కృష్ణ, కాళ్ళ అప్పలరాజు, పూసర్ల రామారావు యాదవ్, పల్ల పోతురాజు, కోరాడ రామక్రిష్ణ,కనకల సూరిబాబు, రాసయ్య, బోని వెంకటరమణ, కొమర రాము, పతివాడ రాంబాబు, మొకర పైడినాయుడు, పివి అప్పారావు,కేబుల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. గెలిచిన అభ్యర్థులతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఊరేగింపుతో శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు అనంతరం భారీ ఊరేగింపుతో సింగన్న బంధ నుండి తాటితూరు గ్రామం కు వెళ్లడం జరిగింది.

97వ వార్డులో రూ.2.76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో 2.76 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు శనివారం శంకుస్థాపనలు చేశారు. సుజాతనగర్ టీచర్స్ లేఅవుట్, వెంకటాద్రి నగర్, గోపాలకృష్ణ నగర్, సప్తగిరి నగర్, లక్ష్మీ నగర్, వుడా కాలనీ తదితరచోట్ల రోడ్లు కాలువలు నిర్మాణాలకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లా డుతూ అభివృద్ధి సంక్షేమ రెండు కల్లగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని వెల్లడించారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సంతోషమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. తాను చేపట్టిన మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్య క్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లోను కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. కాగా కొన్నిచోట్ల పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని పలువురు ఫిర్యాదు చేయగా తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సేనాపతి శంకర్రావు, అవగడ్డ అప్పలనాయుడు, దాట్ల మధు, జనసేన నాయకులు సేనాపతి సోమశేఖర్, గొర్లె అప్పారావు, ఆర్ఎస్ నాయుడు, నాయుడు అయితి సింహాచలం అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్య సాయి విద్యా విహార్ వార్షిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : శ్రీ సత్యసాయి విద్యావిహార్ 39వ వార్షికోత్సవం శనివారం ఎంవిపి కాలనీలోని పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, శ్రీ సత్య సాయి విద్యా విహార్ ప్రిన్సిపాల్, పాలకమండలి సభ్యులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల వేదపఠనం ఆధ్యాత్మిక పరి మళాన్ని ప్రతిబింబించాయి. పాఠశాల నివేదికను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి చేకూరి వరలక్ష్మి సమర్పించగా, పాఠశాల కన్వీనర్ ఎస్.జి.చలం తరపున పాఠశాల పాలకమండలి సభ్యురాలు శ్రీమతి శ్రీదేవి నాగభూషణ్ కన్వీనర్ నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల వివిధ కార్యకలాపాలు మరియు సాధించిన విజయాలతో కూడిన కలర్‌ఫుల్ డిజైన్‌తో రూపొందించిన "స్కూల్ ఫ్లాష్" అనే మ్యాగజైన్‌ను సీపీ శంఖబ్రత బాగ్చి పాఠశాల ప్రిన్సిపాల్, పాలకమండలి సభ్యులతో కలిసి విడుదల చేశారు. అనంతరం శ విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడలు, పాఠ్యేతర కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లి తండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ముదుపాక సాగు నీటి సంఘం అధ్యక్షునిగా పిల్ల వెంకటరమణ

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి మండలం ముదుపాక సాగునీటి సంఘం అధ్యక్షునిగా భారతీయ జనతా పార్టీకి చెందిన పిల్ల వెంకట రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్ గా గొర్లే అప్పన్న ను రైతులు ఎన్నుకున్నారు. విజేతలకు బిజెపి పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు తదితర పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పుస్తక పఠన ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం జరగాలి

ప్రముఖ వైద్యులు డాక్టర్ కూటికుప్పల సూర్యారావు

విశాలాంధ్ర - విశాఖ : ప్రస్తుత కంప్యూటర్ యుగంలో పుస్తక పఠనం పట్ల నిర్లక్ష్యం ఏర్పడుతోందని, ఈ ప్రమాదం నుంచి గట్టెక్కాలంటే పుస్తక పఠనం పట్ల విస్తృత ప్రచారం జరగాలని ప్రముఖ వైద్యులు పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు అభిప్రాయపడ్డారు. అరసం విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో విశాలాంధ్ర 23వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో కవి సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమాజంలోని కవులందురూ సామాజిక స్పృహతో మెలిగి వాస్తవ పరిస్థితులను ప్రజానీకానికి అందజేయడానికి ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఆత్మీయ అతిథిగా డాక్టర్ మాటూరి శ్రీనివాసరావు. కవులు ఎస్.హనుమంతరావు, అడపా రామకృష్ణ, రత్నరాజు, ఫ్రాన్సిస్, బి. కూర్మారావు, బి.రాధారాణి, సత్యవాడ సోదరీమణులు,కేవీస్ మూర్తి, స్వర్ణ శైలజ, బసు పోతన, భీమేశ్వరావు, పరమేశ్వరావు తదితరులు వారి కవితలు చదివారు. అనంతరం కవులందరినీ కూటికుప్పల సూర్యారావు ఘనంగా సన్మానించారు. సభకు అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షత వహించగా, బండి సత్యనారాయణ సారధ్యం వహించారు.

నీతి, నిజాయితీలకు నిలువుటద్దం కామ్రేడ్ సోమరాజు

సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు నివాళి

విశాలాంధ్ర - విశాఖ : సీపీఐ, ఏఐటీయూసీ తగరపువలస సీనియర్ నాయకుడు, రెండు పర్యా యాలు భీమిలి మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేసిన తూతిక సోమరాజు సంస్మరణ కార్యక్రమం శనివారం తగరపువలసలోని స్వగృహంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు నివాళులర్పించి మాట్లాడుతూ నీతి, నిజాయితీ కలిగిన కామ్రేడ్ సోమరాజు భీమిలి మున్సిపాలిటీలో సిపిఐ తరుపున కౌన్సిలర్ గా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. చిట్టివలస జూట్ మిల్లు మెకానికల్ యూనిట్లో పని చేస్తూ పార్టీ, యూనియన్ కార్యకలాపాలలో చురుకుగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. సోమరాజు మరణం వారి కుటుంబంతో పాటు సిపిఐకీ, యూనియన్ కీ పూడ్చలేని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు అల్లు బాబురావు, కానూరి రాంబాబు, మొర అప్పలరాజు, మావూరి వీర్రాజు, నూలు ఆదినారాయణ తెడ్లాపు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం : చెన్నై షాపింగ్ మాల్ విశాఖలో ఏర్పాటు చేశారు. డాబా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ చెన్నై షాపింగ్ మాల్‌లో సినీ నటి శ్రీ లీల ప్రారంభోత్సవం చేశారు. షాపింగ్ మాల్ ప్రారం భోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్ అతిథులుగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్టోర్ అధునాతన కలెక్షన్లతో, ప్రజలందరినీ ఆకర్షిస్తుందని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభించడం సంతోషంగా ఉందని, షో రూమ్ వల్ల ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది అన్నారు. ప్రజల అభిరుచికి తగ్గట్టుగా వస్త్రాలు అందిస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికి అందుబాటు ధరలో వస్త్రాలు లభిస్తాయని, కంచి, ధర్మవరం, పట్టు వస్త్రాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ప్రత్యేక తరగతులు పరిశీలించిన డీఈవో ప్రేమ్‌కుమార్

విశాలాంధ్ర - పద్మనాభం : మండలం లోని పద్మనాభం జిల్లా పరిషత్ హై స్కూల్. పద్మనాభం కేజీ విపి పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ ప్రత్యేక తరగతులను ఆయన సందర్శించి విద్యార్థు లతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులతో మమేకమై, పెద్ద లక్ష్యాలను కలిగి ఉండాలని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు అంకితభావంతో, నిబద్ధతతో ఆ దిశగా ఆసక్తితో చదువుకోవాలని చెప్పారు.అనంతరం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షల్లో 100 శాతం సాధించేందుకు కార్యాచరణ ప్రణాళికను అనుసరించాలని సూచించారు. సందేహాలుంటే ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకుని ధైర్యంగా నమ్మకంతో పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ గ్రేస్ లిల్లీ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలోని నాలుగు నీటి సంఘాల ఎన్నికలకు అధికార యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. మండలంలోని గుడిలోవ ఛానల్ కు సంబంధించి మండల కేంద్రమైన ఆనందపురం హైస్కూల్లోను, కుసులు వాడపల్లి ట్యాంకుకు సంబంధించికుసులువాడ ఎంపీపీ స్కూల్, అంగన్వాడి కేంద్రంలో, సొంట్యం పెద్ద ట్యాంకు సంబంధించి సొంట్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, గంభీరం రిజర్వాయర్ కి సంబంధించి స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ యా ట్యాంకులకు సంబంధించిన ఓటర్లు డైరెక్టర్లలను ఎన్నిక నిర్వహించినట్లు ఇరిగేషన్ ఏఈపి నళిని తెలియజేశారు. గుడి లోవ చానల్ సాగునీటి సంఘం చైర్మన్గా కర్రోతు సత్యనారాయణ వైస్ చైర్మన్ గా మరువల్లి చిన్నయ్య పాత్రుడు,డైరెక్టర్లాగా : భూర్లె గణపతి రావు, కొలుసు శ్రీను ,పెద్ద రామకృష్ణ, మీసాల రాము ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బిఆర్ బి నాయుడు, తాట్రాజు అప్పారావు, రామానాయుడు , బంటుపల్లి. శ్రీనివాసరావు, బంటుపల్లి గోవిందరావు, మీసాల సత్యనారాయణ, ఉప్పాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. శొంత్యం నీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా కోరుకొండ వెంకటరావు ,ఉపాధ్యక్షులు కోరుకొండ రమణ, డైరెక్టర్లుగా కే.అప్పారావు కే.సన్యాసమ్మ ఎన్.లక్ష్మి వి.నర్సిబాబు ఎన్ని కయ్యారు. ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు కోరుకొండ మూర్తి, బొద్దపు పోలీనాయుడు, బొద్దపు గోవింద, లోకిరెడ్డి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. కుసులువాడ నీటి సంఘం చైర్మన్గా రేగాని జగ్గు నాయుడు, వైస్ చైర్మన్‌గా ఎన్ని సత్యరావు డైరెక్టర్లుగా సారికి అప్పలనాయుడు, పడగల అప్పలనాయుడు, బందారు శ్రీనివాసరావు, పడాల సంతోషి ఎన్నికయ్యారు. గంభీర్ నీటి సంఘం చైర్మన్ తెడ్లాపు వెంకటప్పారావు వైస్ చైర్మన్‌గా ఇల్లి పిల్లి రమణ డైరెక్టర్ నాగోతు లక్ష్మి తదితరులు ఎన్నికయ్యారు.

ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి సంఘం ఎన్నికలు అన్ని గ్రామాల్లోని ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. దీనిలో భాగంగా ముందుగా మద్ది గ్రామంలో రాజు వెంకటపతి రాజు చెరువుకి సంబంధించిన ఎన్నికలు ముందుగా సజీవుగా సాగాయి. నల్లి వెంకట గోవర్ధనగిరి అధ్యక్షులుగాను. కాళ్ళ బైరాగి నాయుడు ఉపాధ్యక్షులుగాను. పెంట గ్రామానికి చెందిన గుండమ్మ చెరువుకు సంబంధించిన కరిమిరెడ్డి అప్పలనాయుడు అధ్యక్షులుగాను కొల్లి రామలక్ష్మి ఉపాధ్యక్షులు గాను. పొట్నూరు గ్రామానికి చెందిన నూక మాంబిక చెరువు. గొల్ల బజ్జి మా అమ్మ అధ్యక్షులుగాను బొర్నాల రవి ఉపాధ్యక్షులుగాను. పాండ్రంగి గ్రామానికి చెందిన కాటమయ్య చెరువు కు విన్నీ అప్పలరాజు అధ్యక్షులుగాను వెన్ని శంకర్రావు ఉపాధ్యక్షులు గాను నియమితులయ్యారు. తాటితూరు దివాన్ జి కాలువకురాజా సాగి విశ్వనాథ రవికుమార్ రాజు అధ్యక్షులుగాను బోయి అప్పల రాము ఉపాధ్యక్షులుగాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .కోరాడ గ్రామంలో ఉన్న కృష్ణంరాజు చెరువుకు గెద్ద ఎర్రి నాయుడు అధ్యక్షులు పాండ్రంగి రామకృష్ణ ఉపాధ్యక్షులు గాను గంధవరం గ్రామానికి చెందిన నరసింహ రాజు చెరువు కు కొట్టడ అమ్మ తల్లి అధ్యక్షులుగాను తాండ్రంగి వెంకట గణేష్ ఉపాధ్యక్షులుగను మరల అదే గ్రామానికి చెందిన కర్రివానీ చెరువు. గుమ్మడి కాశీ అధ్యక్షులుగాను తాండ్రంగి సత్యం ఉపాధ్యక్షులు గాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయా గ్రామాల్లో నియమించిన ఎన్నికల అధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులు స్థానిక నాయకుల సహాయ సహకారాలతో ఎంతో ప్రశాంతంగా ఎన్నికలను జరిపారు. మేజర్ పంచాయతీ పాండ్రంగి పంచాయతీలో ఎన్నికైన అభ్యర్థులను స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆర్ ఎస్ డిపి అప్పలనరసింహరాజు, రామరాజు, మహంతి అప్పల రమణ స్థానిక స్థానిక నాయకులు తదితరులు ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డిటి) రిపేర్, ఆపరేషన్, నిర్వహణ కోడ్ ఆఫ్ ప్రాక్టీసెస్ పై సెమినార్ నేషనల్ వర్క్‌షాప్

విశాలాంధ్ర / విశాఖపట్నం : ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ ఇండియా (ఐసిఏఐ) మరియు ఇండియన్ ట్రాన్స్‌ఫార్మర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐటియంఏ) సంయుక్తంగా విశాఖపట్నంలోని ఏపిఈపిడిసియల్ కార్పొరేట్ ఆఫీసులో సెమినార్- మరియు -వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ), భారతీయ ప్రమాణాల బ్యూరో (బిఐయస్), ఆంధ్రప్రదేశ్ స్థానిక డిస్కామ్‌ల మద్దతుగా నిలిచాయి. ఈ వర్క్‌షాప్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల డిటి రిపేర్ యూనిట్ల ఎగ్జిక్యూటివులకు విలువైన అవగాహనను అందించడానికి ఉద్దేశించబడిందన్నారు. విద్యుత్ రంగానికి చెందిన నిపుణులు తమ భావాలను పంచుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ పనితీరు నమ్మకత్వాన్ని మెరుగుపరచడంలో కీలకమైన సవాళ్లు, డిజైన్ మార్పులు, మానిటరింగ్ ఆవిష్కరణలు మరియు ఉత్తమ పద్ధతులపై ఈ కార్యక్రమంలో దృష్టి సారించారు. .ఈ కార్యక్రమం దీప ప్రజ్వలనతో ప్రారంభమై శరత్ చంద్ర కొల్లా వందనోత్సవంతో ముగిసింది. దీనిలో ఎస్ సి కొల్లా (షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ గ్రూప్ సిఈవో, ఐటియంఏ సభ్యుడు), మనస్ కుందు (ఐసిఏఐ ఎనర్జీ రెగ్యులేటరీ వ్యవహారాల సలహాదారు), వి.విజయలలిత (ఏపిఈపిడిసియల్ డైరెక్టర్ ఆపరేషన్స్ చీఫ్ జనరల్ మేనేజర్) తదితరులు పాల్గొన్నారు. కొల్లా, అందరు ప్రతినిధులు, అతిథులను హృదయపూర్వకంగా స్వాగతించారు.

యువతలో పోటీ తత్వాన్ని పెంపొందించాలి

క్విజ్ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర - విశాఖ : యువతలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు దోహద పడతాయని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అన్నారు. విశాలాంధ్ర పుస్తక మహోత్సవంలో భాగంగా శనివారం టర్నర్స్ చౌల్ట్రీలో విశాలాంధ్ర బుక్ హౌస్, వీ డెంటల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో 'వీ క్విజ్' పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. రాజ్యాంగం ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో భారత రాజ్యాంగం ప్రధాన అంశంగా పోటీలు జరిగాయి. నగరంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏడు గ్రూపులుగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఏ.వి.ఎన్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్ట్ ఆఫీసర్, జువాలజీ హెచ్.ఓ.డి. డాక్టర్ ఎ. అర్చన క్విజ్ నిర్వహణలో అత్యంత ఉత్కంఠ భరితంగా క్విజ్ పోటీ సాగింది. కె. ప్రసన్నకుమార్ రూపొందించిన ప్రశ్నావళి పోటీదారుల్లో ఉత్సాహాన్ని నింపింది. వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం.కె. రమేష్ విజేతల వివరాలు ప్రకటించారు. డాక్టర్ వి. ఎస్. కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రథమ స్థానం, విశాఖ ఉమెన్స్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలు ద్వితీయ స్థానం, మిస్సెస్ ఏ.వి.ఎన్. కాలేజీ విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు.. అతిథులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. నెల రోజుల పాటు విశాఖ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కృషి చేసిన విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పి.ఏ. రాజు ను ఈ సందర్భంగా అతిథులు ఘనంగా సత్కరించారు.

గీతంలో ఎన్.ఎం.ఆర్.పై ఎఫ్.డి.పి. ముగింపు

విశాలాంధ్ర - మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గల మూర్తి ప్రయోగశాలలో అధునాతన ఎన్.ఎమ్.ఆర్. పరికరాల పై అధ్యాపకులకు, స్థానిక పరిశ్రమల నిపుణులకు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డవలప్ మెంట్(ఎఫ్.డి.పి)శిక్షణ కార్యక్రమం శనివారం తేది.14.12.2024 తో ముగిసింది. సాధారణ ప్రజలకు బాగా తెలిసిన న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ (ఎన్.ఎమ్.ఆర్) అప్లికేషన్ అనేది మెడికల్ డయాగ్నసిస్ లో ఉపయోగిస్తున్నారు. ఐతే అత్యంత ఖరీదైన ఈ పరికరం ఆధారంగా ఔషధ పరిశోధనలు, బయోమెడికల్ రంగంలో పరిశోధనలు ఏ విధంగా చేయవచ్చో నిపుణులు అవగాహన కలిగించారు. నిపుణుడు డాక్టర్ రాజేష్ సోంటీ ప్రోటీన్ల పాత్రను వివరించడంలో ఎన్ఎంఆర్ ఉపయోగాన్ని వివరించారు. అధునాతన ఎన్ఎంఆర్ సాంకేతికతలను ఉపయోగించి మందులలో మలినాలను గుర్తించడంలో దాని అనువర్తనాన్ని కూడా ఆయన వివరించారు.మరో నిపుణుడు డాక్టర్ దినేష్ 1డి మరియు 2డి ఎన్ఎంఆర్ సాంకేతికతలను ఉపయోగించి వివిధ వ్యాధులకు సంబంధించిన సీరమ్ నమూనాలను అధ్యయనం చేయడంలో వాటి ఉపయోగాన్ని వివరించారు. ప్రొఫెసర్ జగదీశ్, ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ గీతంలోని మూర్తి ప్రయోగశాలలలో జరుగుతున్న అధ్యయనాలు వివరించారు. గీతం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు అధ్యాపకులకు సర్టిఫికేట్లను అందజేశారు. మూర్తి ప్రయోగ శాలల ద్వారా దేశం గర్వించతగ్గ పరిశోధనలు చేపట్టాలని సూచించారు.

శంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : సామాన్య ప్రజలకు కంటి వైద్య సేవలు ఉచితంగా అందించడంలో శంకర్ ఫౌండేషన్ సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. శ్రీ స్వామి వివేకానంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఎన్నో సంస్థలు వివిధ రకాలుగా సేవలు అందిస్తాయని కానీ శంకర్ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు గొప్ప ఆదర్శనీయంగా ఉంటాయని అన్నారు. ఇంతమంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన యాజమాన్యానికి మరియు స్వామి వివేకానంద సేవా సంస్థ వారికి అభినందనలు అని అన్నారు. సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ ఈ రోజు 150 మందికి పైగా పేషెంట్లు వచ్చారని వారిలో 40 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపిక అయ్యారని చెప్పారు. వారికి మొత్తం ఖర్చు అంతా శంకర్ ఫౌండేషన్ వారే భరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ వై.రాజు, శుభాషిణి, సంస్థ సభ్యులు ఈశ్వరరావు, త్రినాథరావు, జి. రాము, ఉమా దేవి, రత్న, సుజాత, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో భూ ఆక్రమణలు..చెరువు గోర్జీలో పక్కా భవన నిర్మాణాలు..!

విశాలాంధ్ర - మందస : మందస మండలం హరిపురం సమీపం సర్వే నెంబర్ 99లో గల 0.81 సెంట్లు, సర్వే నెంబర్ 97లో పెద్ద చెరువులో సుమారు 11 ఎకరాలు విస్తీర్ణంలో గల పెద్ద చెరువు ఆక్రమణకు గురవుతోంది. హరిపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు చెరువు భూకబ్జా లకు పాల్పడి పక్క భవనాలు నిర్మించుకున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆక్రమణ విషయమై చర్యలు తీసుకోవాలంటూ శనివారం మందస తహసీల్దార్ ఎస్ హైమావతి, ఇరిగేషన్ ఎఇ శ్రీనివాసరావులకు హరిపురం గ్రామ సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, మాజీ ఎంపిటిసి బైరిశెట్టి గున్నయ్య ఆయకట్టు రైతులు చెరువు భూకబ్జా లకు సంబంధించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 99లో 0.81 సెంట్లు సర్వే నెంబర్ 97 లో పెద్ద చెరువు 11 ఎకరాలు విస్తీర్ణం గల చెరువు నుంచి సాగు నీటి కాలువల ద్వారా వందల ఎకరాల అయకట్టు రైతులకు భూములు ఉన్నాయని వాటి ద్వారానే సాగునీరు అందుతూ రైతులు వంటలు పండిస్తున్నారని అన్నారు . రహదారి నుంచి సుమారు 400 ఎకరాల భూములతో పాటు ప్రధాన రహదారి రైల్వే గేటుకు రహదారి మార్గం ఇదేనని, పశువులు గొర్రెలతో పాటు జీడి పరిశ్రమలకు వెళ్లేందుకు రైతులు తమ భూముల వద్దకు వెళ్లేందుకు ప్రధాన మార్గమని పేర్కొన్నారు. పెద్ద చెరువు భూకబ్జా పై సమగ్ర సర్వే నిర్వహించి భూకబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో కొంచాడ సురేష్, నల్ల హడ్డి మాస్టర్ కె హరినారాయణ, ఎం.జోగారావు, పి.ప్రదీప్, ఎం జోగారావు, కె.నాగేష్, నల్ల షణ్ముఖరావు,జె జగదీష్ తదితరులు ఉన్నారు.

కిళ్ళాం సాగునీటి సంఘ అధ్యక్షునిగా 'శిమ్మ చంద్రశేఖర్'

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని కిళ్ళాం సాగునీటి సంఘం అధ్యక్షునిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, శిమ్మ చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కిళ్ళాం సాగునీటి సంఘానికి జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా, ఇట్రాజు కేశవరావు ఏకగ్రీవంగా ఎన్నికకాబడ్డారు. ఎన్నికైన అభ్యర్థులకు సాగునీటి సంఘం ప్రత్యేకాధికారి, ఎంఈవో, యు.శాంతారావు ధృవ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులకు పట్టణ టిడిపి నాయకులు, కింజరాపు రామారావు తదితరులు పూలమాలలు వేసి, అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, యాళ్ళ వేణుగోపాలరావు, రావాడ గణపతిరావు, ఖైరి తవిటయ్య, ఖైరి మల్లేశు, తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.